# 2

# అనుసరించుటకైన మాదిరులు

## (1 థెస్సలొనీకయులకు 1:6-10)

అనుకరణ అనేది ప్రజలలో బలమైన వైఖరి. పిల్లలు యితర పిల్లలను మరియు పెద్దలను అనుకరిస్తుంటారు. చివరకు పెద్దలు కూడ యితరుల యొక్క మంచి మరియు చెడు మార్గమును అనుసరించెదరు. క్రీడాకారులు, వ్యాపారవేత్తలు, మరియు ఉద్యోగులు తమ వృత్తిని మరియు జీవనోపాధి మార్గమును మెరుగు పరచుకొని ఉన్నతి సాధించులాగున వారి నైపుణ్య మును అభివృద్ధి చేసుకొనుటకు యితరులను చూచి నేర్చుకొంటారు. మనము యితరుల యొక్క విజయాలను అనుకరించడానికి ప్రయత్నిస్తూ వారు వైఫల్యము చెందిన వాటిలో మనము విజయము సాధించాలని ప్రయత్నిస్తాము.

1వ అధ్యాయము యొక్క తరువాత భాగము అనుకరించుటను గూర్చి ఎక్కువగా చెప్పుచున్నది. మొదటి థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక 1:6–10 వచనాలు సువార్తకు ప్రతిస్పందించుట ద్వారా వారు కలిగియున్న ప్రారంభమును గూర్చి వివరించుచున్నది. వారి క్రియలు ప్రభువు యొక్క మరియు ఆయన శిష్యుల యొక్క జీవన విధానము యొక్క అనుకరణమైయుంది. యితర క్రైస్తవులు అనుకరించుటకు యోగ్యమైనవిగా యున్నవి. యితర సహోదరుల యొక్క జీవితమును గూర్చి జ్ఞానము ఈ నూతన క్రైస్తవుల యొక్క అనుభవములో భాగమైయుండి, క్రీస్తు రాకడకొరకు వారిని సిద్ధపరచుకొనుటకు ఉపయోగిపడునదైయుంది.

మనమెవరిని అనుకరించాలి, మనము ఎట్లు అనుకరించగలము? మనమెవరికి మాదిరిగాయుండాలి?

### క్రైస్తవ మాదిరిని అనుకరించుడి (1:6)

"క్రైస్తవ్యము అనునది బోధించుటకంటె ఎక్కువగా చూచి పట్టుకొనబడునది" అను ఒక మాట కలదు – దీని అర్థము కేవలము పాఠములను వినుటకంటె యితరుల జీవితములో దేవుని చిత్తమును జరిగించుటను చూచుట ద్వారా చాలా సులువుగా నేర్చుకొనబడును. యింకొక మాట ఏమనగా "క్రైస్తవ్యమనేది పట్టుకొనుటకంటె కూడా ఎక్కువగా బోధించబడును." ఇది పరిపూర్ణమైన దేవుని వాక్యము యొక్క ప్రయోజనమును నొక్కి చెప్పుతూ, ప్రతి క్రైస్తవుడు పరిపూర్ణత లేనివాడుగా నడుచుకొంటాడని, మరియు కావున, అతడు అసంపూర్ణమైన మాదిరి అనే వాస్తవమును తెలుపుతుంది.

బైబిల్ యొక్క సత్యమేమనగా, క్రైస్తవ్యము అనేది బోధించబడి మరియు పట్టుబడినట్టయితే చక్కగా నేర్చుకొనబడును. దేవుని చిత్తము మనకు ఖచ్చితముగా నేర్పించబడాలి, అంతేకాక మనము యితరుల జీవితములోని క్రైస్తవ్యమును కూడ చూడవలసిన అవసరం ఉంది. దేవుడు క్రీస్తు యొక్క పరిపూర్ణమైన జీవితములో మనకు మంచి మాదిరి ఇచ్చియున్నాడు. థెస్సలొనీకయులకు సువార్త ప్రకటించబడినప్పుడు వారు క్రీస్తువలే వ్యవహరించవలసినవారైయుండిరి. అంతేకాక వారు తమ ఉపదేశకుల నడవడిని

కూడ చూచి నేర్చుకొనిరి (1:6). మనము యితరులను మన క్రియలనుబట్టి దేవునినుండి దూరముగా నడిపించుటవలనైన నష్టమును గూర్చి ఎరుగునట్టు ఉపదేశించు ప్రతివారికి జ్ఞాపకం చేస్తుంది. అదే సమయంలో, దేవుని వాక్యమును తమ క్రియలలో పెట్టుట ద్వారా యితరులకు మాదిరిగా యుండుటకైన దైవభక్తితోకూడిన జీవితము యొక్క శక్తిని గూర్చి మనము ఎరుగవలసినవారమైయున్నాము.

"మిక్కిలి ఉపద్రవము" అనునది చాలామంది క్రైస్తవులకు దూరముగానున్నటువంటి ఆలోచనయైయుండగా, థెస్సలొనీకయులకు వారు సువార్తను అంగీకరించిన దినమునుండి భారముగా ఉంది. ప్రాచీన ప్రపంచములో పట్టణాలు చాలామట్టుకు కొన్ని వందల కుటుంబాలను మాత్రమే కలిగియుండేవి. అటువంటి చిన్నచిన్న సమాజముల మధ్య సువార్త ప్రకటించబడినప్పుడు ఎవరు తమ యొక్క నమ్మకాలను మార్చుకొని మారు మనస్సు పొందిరో ప్రతి ఒక్కరికి చాలా సులువుగా తెలియబడేది. దైనందిక కుటుంబ పూజలు, మందిర ఆరాధన, తరుచూ జరుపుకునే పండుగలు, మరియు వార్షిక తీర్థయాత్రలు – అబద్ధపు దేవుళ్ళ యొక్క గుర్తింపుతో చేసినవన్నియు కూడ – యిక ఎన్నడును క్రైస్తవుల యొక్క జీవితములో భాగముగా ఉండవు. అతని గృహములో విగ్రహాలు ఉండవు; మందిర అర్పణములలో తను ఎన్నటికి భాగము పంచుకొనడు; అతను మతసంబంధమైన ఉత్సవములనుండి తప్పించుకొనును. అతడు చేస్తున్న ఈ క్రియలన్నింటిని అతని యొక్క యిరుగు పొరుగువారు తెలుసుకొందురు, మరియు వారు దానిని యిష్టపడరు అనగా వారు మార్పు చెందుట యిష్టపడరు. కాబట్టి, దూషణ, దేశబహిష్కరణ, మరియు వారిని కొట్టుట మొదలగునవన్నియు క్రైస్తవుడుగా ఉండుటలో భాగములైనవి.

ఈ పరిస్థితులన్నింటిలోను, థెస్సలొనీకయలోని క్రైస్తవులు మరి ఎక్కువ ఆనందముతో నిండియుండిరి. ఇది మనము గ్రహించడానికి చాలా కష్టముగా ఉంటుంది. వారు ఆ వైఖరిని ఎలా వృద్ధిచేసుకొనగలిగిరి? మానవాత్మ – బాధింపబడిన భావాలతో, భేదభావాలతో, ఒంటరితనముతో పరిశుద్ధాత్మకు ద్వారాన్ని తెరిసింది. పరిశుద్ధాత్మ యీ క్రైస్తవులకు దేవుని ప్రేమను మరియు స్నేహమును, దేవుని సమాధానమును మరియు భద్రతను, దేవుని పోషణను మరియు గమ్యమును పునర్నిర్ధరించింది. వారు యిటువంటి ఆశీర్వాదముల మధ్య నివసించినప్పుడు వారు ఆనందించగలిగిరి. పౌలు ఈ విధముగా ప్రవర్తించుటను చూసిరి, ఎందుకనగా పౌలు "నేనేస్థితిలో ఉన్నను, ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ" నేర్చుకొనియున్నాడు (ఫిలిప్పీయులకు 4:11).

వారు యిప్పుడు విగ్రహారాధననుండి తప్పుకొనియుండిరి. వారు యిప్పుడు తమ బంధువుల మరియు యిరుగుపొరుగు వారితో వారికి కలిగియున్న మతసంబంధమైన సహవాసమునుండి తప్పించుకొనియున్నారు. వారు ఆ నిర్ణయమును తీసుకొనియుండిరి. దేవునిని మరియు దైవభక్తి కలిగిన ప్రజలను అనుకరించుట ద్వారా వారు తమ జీవితములో మంచి మార్గమును ఎంచుకొనుట చూసిరి. యిట్టిది ఎటువంటి ఇబ్బంధికరమైన పరిస్థితులలోను భద్రముగా యుండులాగున వారిని ప్రోత్సహించినది. మనలో ఈ మార్పును మనము చూడగలమా? మనము సరియైన నిర్ణయమును తీసుకొనగలమా? ప్రభువు యొక్క మాదిరిని అనుకరించుటయే జీవితములోని శ్రేష్ఠమైన మార్గమని ఎంచి ప్రభువు మాదిరిని అనుకరించగలమా?

## అనుకరించుటకై యితరులకు మాదిరిగా ఉండుడి (1:7)

దేవుని మార్గమును ఎన్నుకొనుటయనేది మనకు మంచిది, మనము ఈ నిర్ణయమును తీసుకొనినప్పుడు యిది యితరులకు కూడ మంచిది. యితరులకు సహాయపడునట్లుగా తానేమైయున్నాడో నేర్చుకొనుటకు దేవుడు ఎల్లప్పుడు తన ప్రజలను ఉపయోగించుకొన్నాడు.

అపొస్తలుల కార్యములు కేవలము థెస్సలొనీకయుల గూర్చి చెప్పుటయేకాక, మాసిదోనియాలోని ఫిలిప్పీ మరియు బెరయా, మరియు అకయలోని ఎథెన్సు మరియు కొరింథీ పట్టణములలోని క్రైస్తవులను గూర్చి చెప్పుచున్నది. ఇబ్బందికరమైన పరిస్థితులలో థెస్సలొనీకయులు సువార్తకు ప్రత్యుత్తరము యిచ్చిన విధానమును గూర్చి అనేక సంఘాలలోని అనేక క్రైస్తవులు విన్నారు మరియు వారి యొక్క ఆ మాదిరిని అనుసరించుటకు ప్రోత్సహించ బడిరి. యిట్టి పరిస్థితులు కష్టముగా ఉన్నప్పుడు వారికి సహకరించినవి. చాలా స్పష్టముగా చూస్తే, యితర సంఘములను గూర్చిన విషయాలు సంఘములు పరిణితి చెందునట్లు సహాయపడినటువంటి క్రైస్తవ వాతావరణములోని భాగమైయున్నవి.

చాలా సందర్భాలలో స్థానిక సంఘములో జరుగునటువంటివి యితరులకు సంబంధములేని విషయాలని మనమనుకుంటాము. సంఘముల మధ్య సంబంధమును గూర్చి దేవుని యొక్క కోరిక విభిన్నమైనది. కొన్ని సార్లు మనము స్థానిక సంఘ స్వయంపాలనను తప్పుగా అర్థము చేసుకొన్నాము – దేవుని మార్గదర్శకత్వము క్రింద స్థానిక సంఘము యొక్క స్వంత వ్యవహారములు నిర్వహించబడాలి – స్వతంత్ర్యము కొరకు మరియు యితర సంబంధాలు లేకుండుటకు. బైబిల్ యొక్క మాదిరి ఏమనగా మన సందేశమును పంచుకొనుటయే. రెండువేల సంవత్సరాల క్రితము థెస్సలొనీకా సంఘములో ఏమి జరిగిందో ప్రపంచము యొక్క వేరొక దిక్కునయున్న ఆస్ట్రేలియాలోని ప్రజలు కూడ ఎరుగుదురు!

అధికారులు వారిని హింసించిరని మరియు వారి యొక్క యిరుగుపొరుగువారు వారిపై తిరుగుబాటు చేసినదానిని గూర్చి ఆలోచించినప్పుడు, క్లిష్టతరమైన పరిస్థితులు, ఇబ్బందులు ఎదురైనప్పుడు యిట్టివి వారికి సహాయపడగలవు. థెస్సలొనీకాలోని క్రైస్తవులకు ఉద్యోగములు పొందుట, ఆహారమును మరియు వారి యితర అవసరమైన వాటిని కొనుగోలు చేయుట, మరియు వారి యిరుగుపొరుగువారిలో స్నేహితులను కలిగియుండుట చాలా కష్టమైయుండవచ్చు. థెస్సలొనీకయులు కలిగియున్న ఈ రకమైన సమస్యలను మనము కలిగియుండినను, ఉండక పోయినను మన ఆత్మీయ క్షేమానికిని మరియు వృద్ధికి గల బెదిరింపులు మాత్రము చాలా వాస్తవములైయున్నవి. ఇబ్బందికరమైన పరిస్థితులలో యితరులు విశ్వాసులైయున్నారని ఎరుగుట దృఢనిశ్చయము కలిగిన ఆత్మను కలిగియుండుటకు మనకు సహకరించగలదు.

ఒక చిన్న సంఘము యొక్క సభ్యులు ఇబ్బందికరమైన పరిస్థితులలోకూడ తమ క్రైస్తవ్యమును కొనసాగించగలిగినట్టయితే! ఆ చిన్న సంఘము కూడ ఆ పట్టణములోని, రాష్ట్రములోని, దేశములోని మరియు ఖండములోని యితరులకు ప్రోత్సహించునటువంటి మాదిరి కాగలదు. కేవలము పెద్ద సంఘాలు మాత్రమే మాకు మాదిరిగా ఉండగలవని కొన్నిసార్లు అనుకుంటాము, కానీ ఈ క్రొత్త క్రైస్తవుల యొక్క ప్రభావము ఒక చిన్న సంఘములోని ఒక ఉత్సాహవంతమైన ఆత్మ దాని చుట్టూగల ఎన్నో పెద్ద సంఘాలకు ఒక గొప్ప మాదిరిని అందించగలదు. నీవు ఆరాధించే చోట మరియు యితర సంఘాలలోని

మంచి విషయాలను గూర్చి తెలుసుకో మరియు వాటిని యితరులకు అందించుతూ ఉండు.

### మాదిరిగా యుండునట్లు యితరులను నడిపించు (1:8)

థెస్సలొనీకాలో సువార్త వ్యాప్తిచెందుతుండగా బోధకులకు పని లేకుండపోయింది! విద్యార్థులు ఆ బాధ్యతను స్వీకరించారు. వారి పాఠములను బాగుగా నేర్చుకున్నవారైయుండి, ఆ నూతన క్రైస్తవులు అక్కడ ఉన్న వారందరికి సువార్తను గూర్చి చెప్పుచుండిరి. కేవలము ఆ ప్రాంతములోనే కాదు, ప్రపంచమంతట, ప్రజలు సువార్తను గూర్చి చెప్పుచుండిరి. కేవలము ఆ ప్రాంతములోనే కాదు, ప్రపంచమంతట, ప్రజలు సువార్తను గూర్చి వింటూ దానివలన ప్రయోజనమెట్లు పొందవలెనో వినుచుండిరి, చాలా ఉత్సాహ పూరితంగా థెస్సలొనీకాలో ఏమి జరుగుచున్నదో చెప్పుకొనిరి (1:8). థెస్సలొనీకాలో ఏమి జరిగిందో పౌలు, సిల్వానును మరియు తిమోతియులకు ఆ ప్రాంతమంతయు వెళ్ళి చెప్పవలసిన అవసరములేకుండా పోయింది. సందేశము మరియు దాని యొక్క ప్రతిఫలము బోధకులకంటే వేగంగ పయణించినది.

నిజమైన విశ్వాసము మంచి మార్గములోనికి ప్రజలను నడిపించును. ఇట్టి ప్రతిఫలమును చూసిన యితరులు కూడ దీనికిగల కారణమేమిటో తెలుసుకొనగోరుదురు మరియు దానిని యితరులకు చెప్పగలరు! చెడ్డ వార్త అసాధారణమైనది, ఆశ్చర్యమును, మరియు విస్మయమును కలుగజేయునది గనుక త్వరగా వ్యాపించును. నిజమైన క్రైస్తవ్యము కూడ అంతే విస్మయమును కలిగించునదైయుండి, అసాధారణమైయున్నది, కానీ మోసపూరితమైన, అజ్ఞాన మరియు అభద్రతగల ప్రపంచములో క్రైస్తవ్యమనేది ఆకర్షణీయమైనది, మరియు ఎంతో అవసరమైయున్నది. స్థానిక సంఘములోని ఒక వ్యక్తి శుభవార్తను సంఘమంతటికి తరచుగా వినిపించగలడు. సంఘములోని ఒక వ్యక్తి స్థానిక సంఘము యొక్క వార్తలన్నింటిని యితరులకు పంపగలడు. ప్రజలు తన సంఘమును గూర్చి అనుకూలముగా మాట్లాడుకొనుటను వినుటకు దేవుడు యిష్టపడును. అది ఆయనకు గౌరవమును తెచ్చును మరియు ఆత్మలకు సహాయపడును. యితర ప్రజలలో వారు విన్న మరియు చేసిన మంచిని అనుసరించులాగును ప్రోత్సహించునట్లు మంచి వార్తలను రెట్టింపు చేద్దాము రండి.

### మాదిరిని ఉంచుటకు యిష్టపడు (1:9, 10)

అనుకరించుటకు మొదటి మెట్టు ఏదనగా, అనుకరించవలసినదానిని ఎన్నిక చేసుకొనుట. అనేక దేవుళ్ళయందు నమ్మకముంచిన ఏథెన్సు పట్టణ ప్రజలకు, తెలియని దేవుని గూర్చి పౌలు మాట్లాడాడు (అపొస్తలుల కార్యములు 17:22–31). ఆయన నిజమైన సర్వోన్నతుడైన మరియు అత్యున్నత జ్ఞానముగల మరియు అత్యధికమైన ప్రేమగల దేవుడని ఆయన చెప్పాడు. ఆయనతో పోల్చినట్టయితే ఏ దేవుడును సాటియైనవాడు కాడు. అందరికి ఆశ్చర్యమైనది ఆయన యొక్క మహత్వము కాదుకాని ఆయన యొక్క సమీపత్వము, ఎందుకనగా "ఆయన మనలో ఎవరికి దూరముగా నుండినవాడుకాడు." దేవుడు ప్రతి చోట మరియు అనేక విధానములలో తనవలేనున్న పిల్లలైన ప్రజలకు తండ్రిని పోలిన వాడివలేయున్నాడు. థెస్సలొనీకయులు విగ్రహారాధనకును మరియు నిజమైన దేవునిని అనుసరించుటకు మధ్యగల భేదమును చూడగలిగిరి.

పైకి వచ్చుచున్న అనేకమంది దేవుళ్ళకు విరుద్ధముగా థెస్సలొనీకయులు వ్యత్యాసమును చూడగలిగిరి మరియు అల్పులైన వారి దేవుళ్ళను విడిచి సర్వోన్నతుని అనుసరించుటకు వేగిరపడినవారై యున్నారు (1:9, 10). తండ్రివలే మరియు తన పిల్లలుగా స్నేహపూర్వకంగా వారిని ఆదరించిన దేవుని కొరకు వారు అహంకారముతో కూడిన స్వప్రయోజకులైన గ్రీకు అతిథి దేవతలను విడచిపెట్టుటకు నిర్ణయించుకొనిరి. వారిముందున్న అవకాశములను గూర్చి ఆలోచించి వారు ఒక నిర్ణయము తీసుకొనిరి. "ఒక్కనిని" ఆలింగనము చేసుకొనుటకు వారు "అనేకులను" వదిలిపెట్టిరి. ఇది వారి యొక్క సొంత ఎన్నిక లేదా నిర్ణయమైయున్నది కానీ వారి దేవుళ్ళవద్దనుండి వచ్చినట్లుగా ఊహించిన రాజాజ్ఞ కాదు.

ఇది మనము నేర్చుకొనుటకైన ఒక ముఖ్యమైన పాఠము. అందరికంటే కూడ దేవుడు ఉన్నతమైనవాడు. తక్కిన జ్ఞానమంతటికంటే దేవుని వాక్యము ఉన్నతమైనది. దేవుని యొక్క మార్గము తక్కిన యితర జీవన శైలికంటే కూడ ఉన్నతమైనది. ఏదిఏమైనప్పటికి, ఆయన ఎన్నడును తనను అనుసరించుటకు మనలను బలవంతము చేసినవాడు కాడు. క్రైస్తవుడగుట మరియు దేవుని మార్గములో పట్టువిడువక నడుచుటయనేది మన యిష్టము చొప్పున చేయునది. దీనిలో ఎటువంటి బలవంతములేదు కాని – మనలను దేవుడు దత్తతు తీసుకొనుటకు యిష్టపడినట్టయితే అది ఆశీర్వాదము యొక్క ప్రయోజనము మాత్రమే. ఆయన వాక్యమును అనుసరిస్తూ మరియు ఆయన మార్గములో జీవిస్తూ దేవునిని ఎన్నికచేసుకొండి!

మనము దేవునిని మరియు ఆయన అనుచరులను అనుకరించుటకు నిర్ణయించు కొనినట్టయితే, మనము ఆయనను మన నాయకుడిగా చేసుకొనుటకు కొన్ని ప్రేరేపణ లను మరియు కారణాలను తప్పక కలిగియుందుము. పూర్వము విగ్రహారాధికులైన వీరు ప్రతిస్పందించినటువంటి సువార్త సందేశములో యేసు యొక్క పునరుత్థానము మరియు వాగ్దానము చేయబడిన ఆయన రాకడ నాటకీయమైన భాగాలైయున్నాయి. నిజమైన దేవుని కుమారుని రాకడను ఎదుర్కొనుటకు సిద్ధపడుటవలన ఈ క్రైస్తవులను గొప్ప నిరీక్షణతో నింపియున్నది. దేవునిని ముఖాముఖిగా కలుసుకొనుటకు సిద్ధపాటు లేనివారికి కలిగే నష్టమునుండి వారిని కాపాడుటకు యేసు తన ప్రాణమును యిచ్చివేసెను. యేసును ఎదుర్కొనుటయనేది కృతజ్ఞత మరియు ఆనందముతో కూడిన అనుభవము; తాను సిలువపై మరణించుటకు యిష్టపడుచున్నాని మనకు – మరియు వారికి – బోధించిన వానిని కలుసుకొనుట ఒక గొప్ప అవకాశము. థెస్సలొనీకయులు దేవునివలేనుండ కోరుకొనిరి, ఆయన ప్రక్కనయుండగోరిరి; కాని దేవునితో యుండుట, ఆయన ప్రక్కన యుండుట*యనే* దూరదృష్టిని కూడ కలిగియుండిరి!

## ముగింపు

క్రైస్తవ మాదిరి యొక్క శక్తి అనేది మనము క్రైస్తవ జీవితమును జీవించుటకు సహాయపడులాగున మనకొరకు దేవుడు ఉద్దేశించిన ఒక విధానము. ఇట్టి పనిని దేవుడు యేసు జీవితముతో మొదలు పెట్టాడు. సువార్తను విస్తరింపజేసిన అపొస్తలుల జీవితములో ఆయన దానిని కొనసాగించాడు, వారిలో ప్రతి ఒక్కరు క్రైస్తవ ఉపదేశకులకు మరియు అనుచరులకు ఒక మాదిరి ఏర్పరిచిరి. థెస్సలొనీకయా సంఘము వారి మాదిరిని అనుసరించి దానిని యితరులకు అందజేసిరి. మనము యిట్టి నమూనాను అనుసరించుటకు సిద్ధముగా

ఉన్నామా?

క్రైస్తవులు నేడు దేవుని యొక్క విలువైన మాదిరి. మీ జీవితము దేవునికి ఎంతో ముఖ్యమైనది, నీవు ఆయనను అనుమతించినట్టయితే ఆ జీవితము యొక్క ప్రభావమును ఆయన ఉపయోగించు శక్తిలోని భాగమైయున్నది. యితరులు దేవుని వాక్యమును ఎట్లు అన్వయించుకొనుచున్నారో నేర్చుకొనునట్లు యితరుల జీవితమును గమనించుము, మరియు అట్టివారి జీవితములను అనుసరించుటకు ప్రయత్నించుము. యితరులు అనుసరించి దేవుని మహిమపరచులాగున జీవితము యొక్క చిన్న చిన్న అలవాట్లను యితరులకు మాదిరిగా ఉండునట్లు పనిచేయుము! వారి సృష్టికర్తతో మరియు నాయకునితో తిరిగి ఆ గొప్ప ఐక్యతకు వారు సిద్ధముగా యుండునట్లు వారికి సహాయము చేయండి!